# మరోసారి ఆశీర్వదించండి

## పరిగి ఎమ్మెల్యే కొప్పుల మహేశ్‌రెడ్డి



ప్రచార సభలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే మహేశ్‌రెడ్డి

మహ్మదాబాద్, నవంబర్ 24: మరోసారి ఎమ్మెల్యేగా ఆశీర్వదించాలని తాండూరు బీఆర్‌ఎస్ అభ్యర్థి కొప్పుల మహేశ్‌రెడ్డి కోరారు. శుక్రవారం మహ్మదాబాద్ మండల కేంద్రంతోపాటు వెంకట్‌రెడ్డిపల్లి, కంచన్‌పల్లి, చిన్నాయిపల్లి, కొలిమికుచ్చతండా, ధర్మాపూర్, సంగాయిపల్లి, సంగాయిపల్లి తండా, బాపన్‌కుంట తండా, కొలిమిపల్లి, అన్నారెడ్డిపల్లి తండా, శేక్‌పల్లి, ముందలి తండా, మొకర్లబాద్, మంగంపేట్ తండాల్లో ఆయన ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి కేసీఆర్ సహకారంతో మహ్మదాబాద్‌లో జూనియర్ కళాశాల ఏర్పాటు చేసినట్లు గుర్తు చేశారు. అలాగే 'అప్‌నా తండా మే అప్ నా రాజ్' అనే నినాదానికి బీజం వేశామన్నారు.అన్నారెడ్డిపల్లిలో కోటి రూపాయలతో బ్రిడ్జి నిర్మాణం చేపట్టినట్లు తెలిపారు. త్వరలో బ్రిడ్జి పూర్తవగానే బీటీ రోడ్డు కూడా వేయనున్నట్లు తెలిపారు. మండలం ఏర్పడిన తర్వాత అన్ని కార్యాలయాలు మహ్మదాబాద్‌లో ఏర్పాటు చేసి ప్రజలకు పాలన చేరువ చేశామన్నారు. ఎన్నో సంక్షేమ పథకాలు ప్రవేశ పెట్టి ప్రజలను ఆర్థికంగా అభివృద్ధి చేశామన్నారు. కాంగ్రెసోళ్ల మాటలు విని మోస పోవద్దని అభివృద్ధిని చూసి కారు గుర్తుకు ఓటేయ్యాలని కోరారు. ఆయా కార్యక్రమాల్లో ఎంపీపీ మాధవి, జడ్పీటీసీ శ్రీనివాస్‌రెడ్డి, వైస్ ఎంపీపీ ఈశ్వరయ్య గౌడ్, పీఏసీఎస్ చైర్మన్ లక్ష్మినారాయణ, డైరెక్టర్లు రాంరెడ్డి, అశోక్ గౌడ్, రవీందర్ రెడ్డి, చంద్రయ్య, వెంకటయ్య, సర్పంచ్‌లు వెంకట్‌రాంరెడ్డి, శమంతమణి, పార్వతమ్మ, బాలాజి, చాందీ, ఆంజనేయులు, మధులత, గీతా, నర్సమ్మ, బామీనీ బాయి, ఎంపీటీసీ లక్ష్మి, బీఆర్‌ఎస్ మండల అధ్యక్షు లు పెంట్యానాయక్, భిక్షపతి, మాజీ ఎంపీపీ సంజీవరెడ్డి, నాయకులు రాజేశ్వర్, గోపాల్‌రెడ్డి, రాజు గౌడ్, గోవర్దన్‌రెడ్డి, అశోక్‌రెడ్డి. గోవర్దన్‌రెడ్డి, వెంకటయ్య, సాబేర్, మక్బుల్, గఫార్, గోవిందరెడ్డి. రాజు, చిన్న హన్మయ్యా, రాజు, తిర్మల్‌రెడ్డి, వెంకట్‌రెడ్డి, రాంరెడ్డి, కుమ్మరి రాములు, మల్లికార్జున్, నరేశ్, తిర్మలేశ్, హతిక్, శివ, రవీందర్, చింతకింది కేశవులు, ఆయా గ్రామాల నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## 25 నుంచి డిసెంబర్ 7 వరకు
## వ్యవసాయ మార్కెట్ కమిటీకి సెలవులు

పరిగి, నవంబర్ 24: జిల్లాలో శాసనసభ ఎన్నికలు నిర్వహిస్తున్నందున పరిగి వ్యవసాయ మార్కెట్ కమిటీకి ఈనెల 25 నుంచి డిసెంబర్ 7వ తేదీ వరకు సెలవులు ప్రకటించినట్లు జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ నారాయణరెడ్డి శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. రైతులు, వ్యాపారస్తులు, ప్రజలు అసౌకర్యానికి గురికాకుండా ఈ విషయాన్ని గమనించాలని అన్నారు. డిసెంబర్ 8వ తేదీన తిరిగి యధావిధిగా మార్కెట్‌యార్డు పునః ప్రారంభమవుతుందని కలెక్టర్ తెలిపారు.

## పేదల ఆశాజ్యోతి సీఎం కేసీఆర్ : ప్రతిమారెడ్డి


ప్రచారంలో భాగంగా రొట్టెలు కాలుస్తున్న ప్రతిమారెడ్డి

పరిగి, నవంబర్ 24 : పేదల ఆశాజ్యోతి సీఎం కేసీఆర్ అని, సంక్షేమ పథకాలు కొనసాగాలంటే సీఎం కేసీఆర్ నాయకత్వాన్ని మరింత బలపరచాలని పరిగి ఎమ్మెల్యే కొప్పుల మహేశ్‌రెడ్డి సతీమణి కొప్పుల ప్రతిమారెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం పరిగి మున్సిపల్ పరిధిలోని ఎర్రగడ్డపల్లి, పట్టణంలోని మార్కెట్‌లో బీఆర్‌ఎస్ అభ్యర్థి కొప్పుల మహేశ్‌రెడ్డిని గెలిపించాలని ప్రతిమారెడ్డి ఇంటింటికీ తిరిగి ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ బొంబాయి నాగేశ్వర్, బీఆర్‌ఎస్ నాయకులు గౌస్‌పాష, తాహెర్ అలీ, లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## గర్భిణులకు కేసీఆర్ న్యూట్రీషియన్ కిట్లు అందజేత


కులకచర్ల ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో న్యూట్రీషియన్ కిట్‌లు అందజేస్తున్న వైద్యురాలు ప్రశాంతి, సీహెచ్‌వో చంద్రప్రకాశ్

కులకచర్ల, నవంబర్ 24 : గర్భిణుల్లో రక్తహీనతను తగ్గించడానికి ప్రభుత్వం కేసీఆర్ న్యూట్రీషియన్ కిట్లను అందజేస్తున్నదని వైద్యురాలు డాక్టర్ ప్రశాంతి, సీహెచ్‌వో చంద్రప్రకాశ్ తెలిపారు. శుక్రవారం మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో 70మంది గర్భిణులకు న్యూట్రీషియన్ కిట్‌లను అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఏడువస్తువులతో కూడిన బాస్కెట్‌ను అందజేస్తున్నట్లు తెలిపారు. ఈ కిట్ విలువ రూ. 1962 ఉంటుందని, మొదటి కిట్ 14 వారాల నుంచి 27వారాలు ఉన్నవారికి పీహెచ్‌సీలోనే ఇస్తున్నట్లు తెలిపారు. 28వారాల నుంచి 34వారాల వరకు ఉన్న గర్భిణులకు పరిగి సీహెచ్‌సీలో అందజేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంఎల్‌హెచ్‌పీ శివాని, పీహెచ్‌ఎన్ రత్నలత, సూపర్‌వైజర్లు విజయలక్ష్మి, యాదమ్మ, ఏఎన్‌ఎం సుజాత, రత్నమ్మ, గౌరీ, జంగమ్మ, భారతమ్మ, సుజాత, జ్యోతి, శ్రీలత, హెల్త్‌అసిస్టెంట్ వెంకటయ్య, ప్రశాంత్, శ్రీనివాస్, సిరాజ్, లింగమ్మ, 41 మంది ఆశాకార్యకర్తలు పాల్గొన్నారు.

## మహేశ్‌రెడ్డిని గెలిపించి అభివృద్ధికి సహకరించాలి



కులకచర్ల, నవంబర్ 24 : చౌడాపూర్ మండల పరిధిలోని మందిపల్ గ్రామంలో బీఆర్‌ఎస్ నాయకులు పరిగి ఎమ్మెల్యే కొప్పుల మహేశ్‌రెడ్డిని మరోసారి ఎమ్మెల్యేగా గెలిపించి అభివృద్ధికి సహకరించాలని గ్రామస్తులను కోరారు. ప్రతి ఇంటికి తిరుగుతూ ఓటు ఎలావేయాలో చూయిస్తున్నారు. గ్రామాల అభివృద్ధి బీఆర్‌ఎస్‌తోనే జరుగుతుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో పార్టీ గ్రామ నాయకులు మొగులయ్యా, శివకుమార్, రాజు, నర్సింలు, చంద్రయ్యా, భీమయ్యా, పెం టయ్యా, జంగయ్యా, శ్రీకాంత్, ప్రభాకర్, మైసయ్యా, మాసయ్యా, ప్రశాంత్, నరేందర్, గిరి, సాయిలు పాల్గొన్నారు.

## బీఆర్‌ఎస్‌కు మద్దతు ఇవ్వండి


ముస్లింల మద్దతు కోరుతున్న బీఆర్‌ఎస్ నాయకులు

బొంరాస్‌పేట, నవంబర్ 24: బొంరాస్‌పేట, దుద్యాల మండలాల్లో పార్టీ నాయకులు, కార్యకర్తలు ఇంటింటికీ తిరిగి ప్రచారం నిర్వహించారు. బొంరాస్‌పేటలో శుక్రవారం వైస్ ఎంపీపీ శ్రావణ్‌గౌడ్, కోఆప్షన్ సభ్యుడు ఖాజా మైనుద్దీన్, ఉప సర్పంచ్ అంజిలయ్యా, బీఆర్‌ఎస్ మండల యూత్ అధ్యక్షుడు మహేందర్, మండల మైనార్టీ నాయకులు అబ్దుల్ వాహబ్, సలాం తదితరులు మసీదుల వద్ద ముస్లింలను కలిసి బీఆర్‌ఎస్‌కు మద్దతు ఇవ్వాలని కోరారు. సీఎం కేసీఆర్ ప్రభుత్వం మైనార్టీల సంక్షేమానికి అనేక చర్యలు తీసుకుందని, మైనార్టీలు బీఆర్‌ఎస్ గెలుపునకు సహకరించాలని వారు కోరారు. అలాగే తుంకిమెట్ల తదితర గ్రామాల్లో ప్రచారం చేశారు.

## కాంగ్రెస్‌కు ఓటేస్తే అభివృద్ధి కనుమరుగే

బొంరాస్‌పేట, నవంబర్ 24: కాంగ్రెస్‌కు ఓటేస్తే కొడంగల్ నియోజకవర్గంలో అభివృద్ధి కుంటుపడుతుందని బీఆర్‌ఎస్ తాలుకా వర్కింగ్ ప్రెసిడెంట్ మడిగె శ్రీనివాస్ అన్నారు. శుక్రవారం దుద్యాల మండలం కుదురుమళ్లలో విలేకరులతో మాట్లాడారు. కొడంగల్‌కు గతంలో ఎమ్మెల్యేలుగా పనిచేసిన గురునాథ్‌రెడ్డి, రేవంత్‌రెడ్డి ఎలాంటి అభివృద్ధి చేయలేదని అన్నారు. పట్నం నరేందర్‌రెడ్డి ఎమ్మెల్యేగా గెలిచిన ఐదేళ్లలో నియోజకవర్గంలో ఎంతో అభివృద్ధి జరిగిందని, ఎమ్మెల్యే నిత్యం ప్రజలకు అందుబాటులో ఉంటూ ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేశాడని అన్నారు. రేవంత్‌రెడ్డి ఏనాడు ప్రజా సమస్యలను పట్టించుకోలేదని శ్రీనివాస్ విమర్శించారు. కార్యక్రమంలో శ్రీనివాస్, గోపాల్, కృష్ణయ్యా, హన్మంతు, నర్సింహులు పాల్గొన్నారు.

## బీఆర్‌ఎస్ వైపు యువకుల చూపు


పూడూరు, నవంబర్ 24 : రాష్ట్ర ముఖ్య మంత్రి కేసీఆర్ ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలను చూసి బీఆర్‌ఎస్ పార్టీ వైపు యువకులు చూస్తున్నారని ఎంపీపీ మల్లేశం పేర్కొన్నారు. శుక్రవారం పూడూరు మండలం కంకల్ గ్రామంలో ఎంపీపీ ప్రచారం నిర్వహించారు. కాంగ్రెస్, బీజేపీలు ప్రజలను మోసం చేసే విధంగా ప్రచారాలు చేస్తున్నారని తెలిపారు. రైతు బంధు, రైతు బీమా, ఉచిత విద్యుత్, కల్యాణ లక్ష్మి, షాదీముబారక్ వంటి సంక్షేమ పథకాలను కేసీఆర్ ప్రవేశపెట్టారని తెలిపారు. ప్రతి ఒక్కరూ కారుగుర్తుకు ఓటేస్తే రాబోయే రోజుల్లో అనేక సంక్షేమ పథకాలు అందుతాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు నిరటి నర్సింహులు, వీరన్న, అన్వర్, బాలయ్యా, రాజు, మల్లేశ్ , పంచాయతీ వార్డు సభ్యులు తదితరులు ఉన్నారు.

## బీఆర్‌ఎస్‌తోనే అన్ని వర్గాల సంక్షేమం


పరిగి మార్కెట్‌లో ప్రచారం చేస్తున్న నాగేందర్‌గౌడ్

పరిగి, నవంబర్ 24 : బీఆర్‌ఎస్ ప్రభుత్వంతోనే అన్ని వర్గాల సంక్షేమం సాధ్యమని బీఆర్‌ఎస్ పరిగి ఎన్నికల ఇన్‌చార్జి జి.నాగేందర్‌గౌడ్ పేర్కొన్నారు. శుక్రవారం ఆయన పరిగి మార్కెట్‌లో బీఆర్‌ఎస్ అభ్యర్థి కొప్పుల మహేశ్‌రెడ్డిని గెలిపించాలని ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తొమ్మిదిన్నర సంవత్సరాల బీఆర్‌ఎస్ పాలనలో ప్రతి వర్గానికి మేలు చేకూరిందని చెప్పారు. ఈ కార్యక్రమంలో మైనారిటీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి యూసుఫ్, బీఆర్‌ఎస్ నాయకులు మౌలానా, అన్వర్‌హుస్సేన్, అబ్దుల్ బషీర్, తాహెర్, ముజమిల్ పాల్గొన్నారు.

## కారు గుర్తుకు ఓటేసి మహేశ్‌రెడ్డిని గెలిపించండి



దోమ, నవంబర్ 24: కారు గుర్తుకు ఓటేసి మహేశ్‌రెడ్డిని గెలిపించాలని బీఆర్‌ఎస్ పార్టీ కొండాయపల్లి కమిటీ అధ్యక్షుడు బాలకృష్ణ యాదవ్ అన్నారు. మండల పరిధిలోని కొండాయపల్లి గ్రామంలో శుక్రవారం పార్టీ నాయకులతో కలిసి ప్రచారం చేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ గ్రామ అధ్యక్షుడు నిమ్మలి మొగులయ్యా, హన్మంతు, వార్ల అశోక్, ఈడిగి అనంతయ్యగౌడ్,నాడేపల్లి బసమ్మ తదితరులు పాల్గొన్నారు.